# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



**విలేకర్లు కావలెను**

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం16 డిసెంబర్2024

Digital Edition




## ప్రతి నెలా 10వ తేదీలోగా నిధుల చెల్లింపు:

ప్రజా గొంతుక డెస్క్ సంక్షేమ హాస్టళ్లలో పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో వారిని భాగస్వాములుగా, భవిష్యత్తు తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారుచేవెళ్ల నియోజకవర్గం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం.. కామన్ డైట్‌ను ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులతో కలిసి అక్కడే భోజనం చేశారు. అంతకముందు జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలతో పోల్చితే ప్రభుత్వ స్కూళ్లల్లో క్వాలిఫైడ్ టీచర్లు, మంచి వసతులు, మంచి జీతాలు ఉన్నా, ఎందుకు ప్రమాణాలు పెంచలేకపోతున్నామో ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి వారిని భాగస్వాములను చేయడం ద్వారా వారికి అవసరమైన ఆహారాన్ని వారే ఎంపిక చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. ప్రతిసారీ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఏదో ఒక సమస్య తెచ్చిపెట్టడం కాకుండా ఎంతో ముందుగానే పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. స్కూల్ యూనిఫామ్ బాధ్యతను రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించాం. కుట్టు పనికి ఇచ్చే రుసుమును కూడా రూ.25 నుంచి రూ.75 కు పెంచాం. స్కూళ్లకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం. వారంలో రెండు మూడు రోజులు రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించామని సీఎం రేవంత్ చెప్పారు.

## పేద ఉద్యమ కళాకారులను గుర్తించాలి



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది కవులు, కళాకారులు పాల్గొనగా వారిలో కేవలం 9 మందిని మాత్రమే ఎంపిక చేయడంలో ఆంతర్యం ఏమిటని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు.9 మందిని కాదు 90 మంది ఉద్యమ కళాకారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మందకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో రేవంత్ రెడ్డి పాల్గొనక పోవడం వల్లనే నిజమైన కళాకారులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కమిటీ లేకుండా కళాకారుల ఎంపిక జరిగిందని ఆరోపించారు. దళిత మాదిగ కళాకారులను సీఎం మర్చిపోయారని విమర్శించారు. ప్రభుత్వం గుర్తించిన 9 మంది కళాకారులలో ఒక్క మహిళా లేదన్నారు. అయితే ఒక్కొక్క కళాకారుడికి 300 గజాల ఇంటి స్థలం, కోటి రూపాయలు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇకనైనా నిజమైన కళాకారులను గుర్తించకపోతే ప్రభుత్వంతో యుద్ధం చేస్తామని మందకృష్ణ హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదించబోమన్నారు.



## ‘మహా’ మంత్రివర్గ విస్తరణ

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాకూటమి ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో పలువురు సీనియర్ నేతలకు నిరాశే మిగిలింది. సామాజిక, ప్రాంతీయ సమతుల్యతతో చాలా మంది కొత్త ముఖాలు మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాకూటమి భారీ మెజారిటీ సాధించడంతో డిసెంబర్ 5న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. ఉప ముఖ్యమంత్రులుగా మాజీ ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే, మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేశారు. 10 రోజుల తర్వాత ఆదివారం రాష్ట్ర రాజధాని నాగ్‌పూర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన మంత్రివర్గ విస్తరణలో 39 మంది కొత్త మంత్రులతో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. వీరిలో 33 మంది కేబినెట్ మంత్రులు, ఆరుగురు రాష్ట్ర మంత్రులు ఉన్నారు.సంఖ్యాబలం ఆధారంగా బీజేపీకి చెందిన 19 మంది, శివసేనకు చెందిన 11 మంది, ఎన్సీపీకి చెందిన 9 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులతో కలిపి రాష్ట్ర మంత్రివర్గంలో మొత్తం మంత్రుల సంఖ్య 42కి చేరుకుంది. నాగ్‌పూర్‌లో రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు ఈ మంత్రివర్గ విస్తరణ జరిగింది.

## తప్పు నాదే.. క్షమించండి



ప్రజా గొంతుక డెస్క్ రిపోర్టర్ పై దాడి ఘటనలో గాయపడ్డ రంజిత్ కు నటుడు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు స్వయంగా క్షమాపణలు చెప్పారు. తాను కోపంలో అలా చేశానని.. తనదే తప్పు అని అతని కుటుంబాన్ని క్షమాపణ కోరారు.యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు రంజిత్‌ను ఈరోజు మోహన్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా%'ౕ% దాడి జరిగిన రోజు తప్పు తనదేనని అంగీకరించారు. రంజిత్ తో పాటు అతని కుటుంబ సభ్యులకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. మోహన్ బాబుతో పాటు మంచు విష్ణు కూడా జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసి పరమర్శించాడు.మంచు కుటుంబ కలహాలను కవర్ చేసేందుకు తమ నివాసానికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు దాడి చేశారు. ఈ క్రమంలో ఓ టీవీ చానెల్ రిపోర్టర్ రజింత్‌కు తీవ్రంగా గాయపడ్డాడు. మోహన్ బాబు దాడి దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే, ఈ ఘటనతో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు కూడా నమోదు అయ్యింది.



## అమెరికా పర్యటనకు కేసీఆర్

ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్ తొందరలో అమెరికాకు వెళ్ళబోతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కాని అంతకుముందు కాని కేసీఆర్ అమెరికాకు వెళ్ళిందిలేదు.పదేళ్ళ అధికారంలో ఉన్నపుడు ప్రభుత్వం తరపున విదేశాల్లో ఎక్కువగా పర్యటించింది కొడుకు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మాత్రమే. మామూలుగా అధికారంలో ఉన్నపుడు ముఖ్యమంత్రులు విదేశీప్రయాణాలు చేస్తుంటారు. అలాంటిది దానికి రివర్సులో ప్రధాన ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ అమెరికా పర్యటనకు వెళుతుండటం ఆశ్చర్యంగా ఉంది. ఇపుడు అమెరికాకు ఎందుకు వెళుతున్నారన్నది పార్టీ నేతలకు కూడా అంతుబట్టడంలేదు. మనవడు హిమాన్షు అమెరికాలో చదువుకుంటున్నాడు. మనవడితో గడిపేందుకు కేసీఆర్ అమెరికాకు వెళుతున్నారేమో అనే చర్చ పార్టీ నేతల మధ్య జరుగుతోంది.అమెరికాకు ఎప్పుడు బయలుదేరుతారనే విషయం స్పష్టంగా తెలియకపోయినా వెళ్ళిన దగ్గర నుండి రెండునెలలు ఉంటారని మాత్రం సమాచారం. పోయిన ఏడాదిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుండి కేసీఆర్ జనాల్లోకి పెద్దగా వచ్చిందిలేదు. ఈ ఏడాదిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం విస్తృతంగా ప్రచారం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలి



ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ
వలిగొండ డిసెంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మంటి రమేష్ ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల జేఏసీ కార్యాలయంలో మాట్లాడుతూ అన్నారు అలాగే వలిగొండ మండల ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షులు గాజుల యాదగిరి చేతుల మీదుగా మండల ప్రధాన కార్యదర్శిగా మంట్టి లింగయ్య కోశాధికారిగా జోగు చిన్న యాదయ్యను నియమించి నియామక పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటేశం నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా కన్నాల రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా కన్నాల రవి కుమార్ నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కన్నాల రవి కుమార్... మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి సరైన న్యాయం చేస్తూ,సంస్థ నియమనిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీస్తూ,సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర కమిటీకి,జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



# మేళబాయి తాండలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం పాల్గొన్న

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఫరూఖ్ నగర్ మండలం మేళబాయి తాండాలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన దేవాలయం,విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "ఆంజనేయ స్వామి కృపా ఎల్లప్పుడూ షాద్ నగర్ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నాను" అని చెప్పారు. భవిష్యత్తులో రామరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణం కోసం కృషిచేసిన గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్ సింగ్, అత్తాపురం మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో భక్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని సుసంపన్నం చేశారు.

# టి యు జేఏసీ మండల ప్రధాన కార్యదర్శిగా మంటి లింగయ్య

వలిగొండ డిసెంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ మండల ప్రధాన కార్యదర్శిగా మంటి లింగయ్యను నియమిస్తూ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి ఆదివారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంటి లింగయ్య మాట్లాడుతూ నన్ను టియుజేఏసీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మండల అధ్యక్షులు గాజుల యాదగిరి కి కృతజ్ఞతలు తెలిపారు

# సి.సి-రహదారుల నిర్మాణ పనులకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే డా??తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం నియోజకవర్గ అభివృద్ధి-ప్రజాసంక్షేమంలో భాగంగా తెలంగాణా ప్రభుత్వం,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము వారి సహకారంతో నేడు దుమ్ముగూడెం మండలంలోని చినబండిరేవు గ్రామం, తదితర కాలనీల్లో సుమారు "పద్దెనిమిది సిసి రహదారులను సుమారు ఎనభై ఆరు లక్షల" అంచనా వ్యయంతో కూడిన అంతర్గత సిసి రహదారుల నిర్మాణపనులకు శ్రీకారంచుట్టేందుకు హాజరై,అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రజానాయకులు-భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులుతెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం సిఐ అశోక్ పోలీస్'సిబ్బంది మండల అధ్యక్షులు%ఽ%నాయకులు లంక అబ్బులు, శివాజీ, సాంబశివరావు, పిలక వెంకట్రెడ్డి కోడి చంటి, భీమరాజు,పాయం వెంకటేష్, నరేంద్ర,శివ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 15 చిక్కిరి. శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని సరస్వతీ గూడ ఫంక్షన్ హాల్ ఓపెనింగ్ అలాగే దెబ్బడగూడలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి పూజా స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి సబితాఇంద్రారెడ్డి, స్వాములు శ్రీ అయ్యప్ప స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు షాలువతో సత్కరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయ్యప్ప స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# దేవుల నాయక్ కూతురి మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి



అనంతరం శ్రీ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 15 చిక్కిరి.శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని అమీర్పేట్ ఆవుల శివాజీ ఫంక్షన్ హాల్లో దేవుల నాయక్ కూతురి వివాహానికి అలాగే మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి స్వాములు శ్రీ అయ్యప్ప స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు షాలువతో సత్కరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయ్యప్ప స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు



## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం...పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 15 చిక్కిరి.శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంగడి వీరభద్ర సన్నిధానం లో నిర్వహించినటువంటి ఇరుముడి పూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ 41 రోజులు కఠోర దీక్షతో పూజలు నిర్వహించి శబరికి బయలుదేరుతున్న స్వాములకు ఆ అయ్యప్ప స్వామి వారి దయ, కృప ఉండాలని అందరూ కూడా క్షేమంగా వెళ్లి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్, గడ్డం శ్రీకాంత్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మహా పూజలో పాల్గొన్న శ్రీరాములు అందెల



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 15 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఇమ్మడి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి వేదమంత్రాలతో, మెట్ల పూజ, దీపారాధన అయ్యప్ప స్వామి జోలపాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు గుర్రం యాదయ్య, ఇమ్మడి వీరేష్, రాఘవేందర్, చింటూ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నారాయణగూడ సంధ్య థియేటర్ యాజమాన్యంపై మరియు అల్లు అర్జున్ పై తీవ్రంగా మండిపడ్డా

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యాదే నవీన్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



పుష్ప 2 సినిమాకు వచ్చిన రేవతి కుటుంబం అల్లు అర్జున్ మరియు సంధ్య థియేటర్ యాజమాన్యం వల్లనే రోడ్డున పడింది నిండు ప్రాణాలను బలి తీసుకున్నారు.అల్లు అర్జున్ నిర్లక్ష్యం వళ్ళనే ఈ ఘటన చోటు చేసుకుంది. చిన్న పిల్లలు అనాధలు అయిపోయారు.ఒకరోజు అల్లు అర్జున్ ని అరెస్టు చేసి జైల్లో పెడితేనే సినిమా ఇండస్ట్రీ మొత్తం అల్లు అర్జున్ ని పరామర్శించడానికి బయలుదేరారు. మరి ఆ రేవతి చనిపోయినప్పుడు ఆ పిల్లలకు ఆసరాగా ఆ కుటుంబానికి నేనున్న అని ఏ ఒకరు సినిమా ఇండస్ట్రీ వాళ్ళు వచ్చి ధైర్యం చెప్పలేదు.ఇదేనా మీ సినిమా ఇండస్ట్రీలో ఉన్న పద్ధతి న్యాయం అనీ గ్యాదే నవీన్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.రేవతి కుటుంబానికి రెండు కోట్లు ఇవ్వాలని గ్యాదే నవీన్ డిమాండ్ చేశారు.అల్లు అర్జున్ కి ఏ మాత్రం మానవత్వం ఉన్న రేవతి పిల్లలకు అల్లు అర్జున్ పిల్లలు అనుకోని రేవతి ఇంటికి వెళ్లి రెండు కోట్లు రేవతి పిల్లల పేరు మీద డిపాజిట్ చేసి చదువు బాధ్యత తీసుకోవాలని గ్యాదే నవీన్ డిమాండ్ చేశారు.

## పేద ప్రజలు వేసుకున్న గుడిసెలు కూల్చివేయడం అమానుషం:-సంఫీ ఎలేందర్ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



రోజు తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయం శివనగర్ తమ్మెర భవన్ లో వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఫీ ఎలేందర్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం వరంగల్ మండలం పైడిపల్లి గ్రామంలో అర్ధరాత్రి పూట కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వారి సహకారంతో జెసిబిలు తీసుకొని వచ్చి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలు గత నాలుగు సంవత్సరాల క్రితం గుడిసే లు వేసుకొని జీవనం సాగిస్తూ ఉంటే పోలీస్ వారు అర్ధరాత్రి గుడిసె వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ గుడిసెలను నిర్ధక్షిణంగా కూల్చివేసి పేద ప్రజలను రోడ్డు మీద వేశారు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సర కాలంలో మూడుసార్లు గుడిసెలను కూల్చివేసిన కూడా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు గారు గానీ మాట్లాడకపోవడం బాధాకరమని అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలకు ఇండ్లు పట్టాలు వస్తాయని అని నమ్మి ఓటేసి గెలిపించుకుంటే పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి చెబుతుంది అంటూ పోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం అయినా కూడా ఇంత నిర్ధాక్షిణ్యంగా గుడిసెలను కూల్చివేయలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆవేదన వెళ్లగక్కారు ఇంకొకసారి పేద ప్రజలు వేసుకున్న గుడిసెల జోలికి వస్తే మీ జెసిబి లు మా తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నాయకులపై నుండి తీసుకొని వెళ్లి కూలగొట్టాలని హెచ్చరించడం అయినది.

## సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం కమ్యూనిస్టుల గొప్పతనం

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాల లోకి అడుగుపెడుతున్న సందర్భంగా, సిపిఐ పార్టీ సభ్యత్వాన్ని పెంచి కమ్యూనిస్టుల గొప్పతనాన్ని చాటాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.సిపిఐ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య ఆధ్వర్యంలో, నందిగామ మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో సిపిఐ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పానుగంటి పర్వతాలు పాల్గొని, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న భారతదేశంలోని కాన్పూర్ పట్టణంలో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ, 2024 డిసెంబర్ 26 నాటికి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 100 సంవత్సరాల లోకి అడుగుపెట్టడం కమ్యూనిస్టుల గొప్పతనాన్ని చాటుకుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా, పర్వతాలు అన్నారు, దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏ పార్టీ ఉన్నా, అది కేవలం సిపిఐ పార్టీనే అని కొనియాడారు. 99 సంవత్సరాలుగా ప్రజల పక్షాన ఉంటూ, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అధికారంలో ఉన్న లేదా లేనప్పటికీ నిరంతరం పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆదరించి, అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు.ఈ సభ్యత్వ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు శ్రీ మల్లేష్, పొన్నేష్, గడ్డం లక్ష్మయ్య, జగదీష్, ఫకీరయ్య, అశోక్, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దేశ్వర ముదిరాజ్ స్వామి, శ్రీ అయ్యప్పస్వామి 18వ మహా పడిపూజ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మున్సిపాలిటీలోని ఆర్బీ నగర్ కాలనీలో, శ్రీ మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో సిద్దేశ్వర ముదిరాజ్, శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. కన్య స్వాములతో పేటతుల్లి ఆడిచి గురు స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా, శంషాబాద్ మునిసిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు స్వాముల సేవలకు శాలువాలతో సత్కారం చేసి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.సిద్దేశ్వర గురుస్వామి మాట్లాడుతూ, “జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను” అని పేర్కొన్నారు. ఆయన తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పూజా కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై, అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. పూజలు, భజనలు, హారతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, భక్తులు సకల శుభాల కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీ మహేష్ గురు స్వామి సహా ఇతర గురు స్వాముల సేవలను భక్తులు ప్రశంసించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములు యాదగిరిగురు స్వామి కృష్ణ గురుస్వామి, వెంకటేష్ గౌడ్ గురు స్వామి,ఆంజనేయులు గౌడ్ గురు స్వామి, శ్రీరాములు గురు స్వామి,రవీందర్ గౌడ్ గురు స్వామి, వినోద్ గురు స్వామి, తోకల శశిధర్ గురు స్వామి, నర్సింగ్ రావు గురు స్వామి,పెద్ద సంఖ్యలో గురు స్వాములు భక్తులు, రంగా రెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, శంషాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, సురేష్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులసమస్యలు పరిష్కరించాలి

చర్చలకు పిలిచి సమ్మె విరమింప చేయాలి:సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 15:



మెదక్ జిల్లా.శివ్వంపేట స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులను చర్చలకు పిలవాలని సమ్మెను విరమింప చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పే స్కేల్ ఇవ్వాలని కోరుతూ గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నారన్నారు. జిల్లాస్థాయిలో ఏపీఓ, సిస్టమ్ అనలిస్ట్, టెక్నికల్ పర్సన్లు, ఆపరేటర్లు, డిఎంఎంటి మెసెంజర్లు, మండల స్థాయిలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు,ఐఈఆర్పీఎస్, మెసెంజర్లు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సిఆర్పిలుగా, పాఠశాల స్థాయిలో పార్ట్ టైం ఇన్స్టర్లు(ఆర్ట్, పిఈటీ, వర్క్ ఎడ్యుకేషన్)గా కేజీబీవీ యూఆర్ యస్ లలో, స్పెషల్ ఆఫీసర్లు పీజీసీ ఆర్టీలు ,సీఆర్టీలు,పిఈటీలు, ఏఎన్ఎం, అకౌంటెంట్లు,క్రాఫ్ట్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు,కుక్ వాచ్ ఉమన్లు, స్వీపర్లు, స్కావెంజర్లు,18 ఏండ్లుగా అతి తక్కువ వేతనాలకే పని చేస్తున్నారన్నారు. ఏండ్లు గడుస్తున్న ఒకే వేతనం తప్ప పెరుగుతున్న నిత్యవసరాలు అనుగుణంగా వేతనం పెంచడం లేదని అన్నారు. కనీసం ఆరోగ్య కార్డులు, మహిళలకు ప్రస్తుతి సెలవులు, జీవిత బీమా చనిపోయిన ఉద్యోగ కుటుంబాలకు ఎక్సగ్రేషయా, అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగం వంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. వారంతా ఆర్థికంగా ,సామాజికంగా వెనుకబడిన వర్గాలకి చెందిన వారన్నారు.ప్రభుత్వం ప్రతిపక్షంగా ఉన్నప్పుడు వారి సమస్యలు పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారూ అన్నారు. ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించకపోవడంతో నిరవధిక సమ్మెకు పోనుకున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి వారిని రెగ్యులరైజ్ చేయాలని, పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 25 లక్షలు ఇవ్వాలని , ప్రభుత్వ నియమాకాలో వెయిటేజ్ కల్పించాలని కోరారు.రిఎంగేజ్ విధానాన్ని రద్దు చేయాలని ఇతర న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలన్నారు ప్రభుత్వాని కోరారు.

## రెడ్ క్రాస్ సేవలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బాసట

రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో చర్చించి తలసీమియా పిల్లలకు పింఛన్ అందేలా ప్రయత్నం రెడ్ క్రాస్ ముందు ప్రధాన రహదారిని రెడ్ క్రాస్ రోడ్ గా నామకరణం ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



హనుమకొండ రెడ్ క్రాస్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా తలసీమియా పిల్లలకు పింఛన్ మంజూరు చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో రెడ్ క్రాస్ కార్యాలయంలో రెడ్ క్రాస్ కార్యకలాపాల భవన నిర్మాణానికి ఆదివారం వారు భూమి పూజ నిర్వహించారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకం ఆవిష్కరించారు.అదే విధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి.శ్రీనివాస్ రావు ద్వారా బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ ఫౌండర్ డాక్టర్ వీరమల్ల చరణ్ జిత్ రెడ్డి ఉచితంగా అందించిన 10 అత్యాధునిక(అమెరికా)బెడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం తలసీమియా పిల్లలతో మాట్లాడి,వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన సేవలతో పాటు రాష్ట్రంలో తొలి స్థానంలో నిలుస్తున్న రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారు.తలసీమియా పిల్లలకు పింఛన్లు అందేలా ముఖ్యమంత్రితో చర్చిస్తానని ఈ సందర్భంగా అయన హామీ ఇచ్చారు.ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ఉన్న రెడ్ క్రాస్ రోడ్ లా హనుమకొండ లో రెడ్ క్రాస్ ఎదురుగా వున్నా ప్రధాన రహదారిని ‘రెడ్ క్రాస్ రోడ్’ గా నామకరణం చేయాలని మేయర్ ని కోరారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ అభివృద్ధి కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ‘రెడ్ క్రాస్ రోడ్’ గా నామకరణం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.రెడ్ క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు పంపిస్తామని చెప్పారు.రెడ్ క్రాస్ కమిటీ తరపున ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి శాలువా,పుష్ప గుచ్చం,జ్ఞాపిక ను అందించి సత్కరించారు.రెడ్ క్రాస్ సిబ్బందికి నివాస స్థలాలు మంజూరి చేయాలనీ వినతిపత్రం అందజేయగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి,పెద్ది వెంకట నారాయణ గౌడ్,వైస్ చైర్మన్,బొమ్మినేని పాపిరెడ్డి,కోశాధికార,ఈ.వి.శ్రీనివాస్ రావు,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్,డాక్టర్ మాగంటి శేషుమాధవ్,పొట్లపల్లి శ్రీనివాస్ రావు,డాక్టర్ %౧%.సంధ్యారాణి,చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణారెడ్డి,స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి,జీవితకాల సభ్యులు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక కాంగ్రెస్: కె.ఎల్.ఆర్

బడంగ్ పేట కార్పొరేషన్ లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 15 చిక్కిరి.శ్రీకాంత్




భారతదేశంలో అన్ని కుల, మతాలను సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ లో పాస్టర్ సాయిలు ఆధ్వర్యంలో బియుపిఎ ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ... హిందూ, ముస్లిం, క్రిస్టియన్ బాయ్... బాయీ అనే సిద్ధాంతాన్ని దేశానికి హస్తం పార్టీ నేర్పిందని గుర్తుచేశారు.కొన్ని పార్టీలు మత రాజకీయాలు చేస్తూ... దేశ పౌరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నాయని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈనెల 25న క్రిస్మస్ వేడుకలను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి మత సామరస్యాన్ని చాటుతామని చెప్పారు.ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినకుండా అందరి దేవుళ్లను సమానంగా గౌరవిస్తామని కిచ్చెన్న తెలిపారు.రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు కేఎల్ఆర్. భవిష్యత్ లో ఉన్నత రాజకీయ పదవులు చేపట్టాలని... పాస్టర్లు ప్రార్థన చేసి కిచ్చెన్నగారికి దీవెనలు అందించారు. ఈకార్యక్రమంలో క్రైస్తవులు సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలో అర్ధనారిశ్వరులుగా పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్నారు

చరిత్రలో ఎక్కడ లేని విధంగా ట్రాన్సిజెండర్లకి ట్రాఫిక్ శాఖ ఉద్యోగాలు కల్పించారు.వరంగల్ మహా నరగంలో అర్హులై,ఆసక్తి ఉన్నవారిని ఎంపిక చేసేలా పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడుతా.ట్రాన్సిజెండర్ ల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని. ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



కాజీపేట ఫాతిమా నగర్లోని బాల వికాస్ కేంద్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ట్రాన్స్ జెండర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ,ఎక్కడ లేని విధంగా ట్రాన్సిజెండర్లను ట్రాఫిక్ పోలీసులగా నియమించింది.రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ లో కూడా ఆసక్తి కలిగిన వారిని నియమించేలా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నారు.ట్రాన్స్ జెండర్ ల పెన్షన్ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి అసెంబ్లీ వేదికగా తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపుతామని చెప్పారు.అర్ధనారీశ్వరులుగా సమాజంలో మార్పుతో ఉంటున్న ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వ పరమైన పథకాల అమలులో కొంత శాతం కేటాయించేలా ఇందిరమ్మ ఇళ్లవైషయంలో,ఔట్సోర్సింగ్ ఉద్యోగ భర్తీలలో తప్పకుండా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు.ట్రాన్స్ జెండర్ల ఆరాధ్య దైవం మొరిగే మాత ఆలయ నిర్మాణం కోసం స్థలం మరియు నిధులను జిల్లా కలెక్టర్ తో చర్చించి ఖచ్చితంగా సమకూర్చుతామని తెలియజేశారు.రేషన్ డీలర్ లుగా,గురుకుల పాఠశాలలో వార్డెన్స్ లుగా విధులు కల్పించేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ రాష్ట్ర అడ్వైసర్ ఇ.వి.శ్రీనివాస్ రావు,ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ రాష్ట్ర అధ్యక్షులు లైలా,కార్యదర్శి రంజిత,స్నేహ,నిమిష మరియు కాంగ్రెస్ పార్టీ స్థానిక డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్,నాయకులు మల్లారెడ్డి, పుట్ట రఘుపాల్ రెడ్డి,రవి ప్రసాద్,రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు బిళ్ళ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డా. పోతుగంటి వీరాచారికి జాతీయ సాహితీ సేవా పురస్కారం

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్15) సూర్యాపేట:



ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు జిల్లా మంత్రాలయంలో ఆదివారం పరిమళ విద్యా నికేతన్ లో 142 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, 32 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక తెలుగు సంస్కృతి సామాజిక సేవా సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారి సారథ్యంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని విశిష్టతను ప్రతిబింబించేలా తెలుగు భాష వికాసానికి దోహదపడే సాహిత్య సదస్సును కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలోసూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత,సామాజిక కార్యకర్త డా. పోతుగంటి వీరాచారి పాల్గొని కవిత గానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరాచారిని, అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా జాతీయ సాహితీ సేవా పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా శాలువతో సత్కరించి మెమోటో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కమిటీ అధ్యక్షురాలు నాగ జ్యోతి, సువర్ణ జోషి, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన రుద్ర సేన యూత్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లిలో రుద్రసేన యూత్ అసోసియేషన్ నూతనంగా ప్రారంభించడం జరిగినది. అసోసియేషన్ ప్రారంభించిన సందర్భంగా తంగడపల్లిలో గల ప్రాచీన శివాలయంలో యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి యూత్ లోగోని ఆవిష్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి స్థానిక ఆరో వార్డ్ కౌన్సిలర్ ఆలె నాగరాజు ప్రత్యేక అతిథిగా పాల్గొని యూత్ లోగోని ఆవిష్కరించడం జరిగినది. కౌన్సిలర్ మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలలో పాల్గొని గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అధ్యక్షుడు అయినటువంటి అంతటి లింగస్వామి గౌడ్ మాట్లాడుతు మా యూత్ ఆధ్వర్యంలో రాబోవు కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు మండల యువజన నాయకులు చికూరు వెంకటేశం ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జీట్ట కృష్ణ యాదవ్ జిట్ట జనార్దన్ దేశగోని శ్రీనివాస్ గోద లింగస్వామి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గురువులు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు చూపిన బాటలో నడవాలి

**ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్**

అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం రోజున అన్న ప్రసాద వితరణనను సూరపల్లి రవి - లక్ష్మి సాన్వి ఆర్యనాధన్మరియు సామ యాదిరెడ్డి - వైష్ణవికుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారుఅన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడతు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి పుట్టిన నేలపై శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు అది శంకరాచార్యులు జన్మించారు. ఆదిశంకరాచార్యులు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలు చేసి ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చి ప్రజలందరూ ఒకటే ప్రజల మధ్యలో ఉన్న వ్యత్యాసాలను రూపుమాపటానికి ప్రయత్నం చేసినారు ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్ చింతల సాయిలు సుక్క సుదర్శన్ బోరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి బూత్ అధ్యక్షుడిగా ఆంజనేయులు.

శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్,డిసెంబర్ 15:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పరికి బండలో ఆదివారం బిజెపి బూత్ కమిటీ నిర్వహించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బూత్ అధ్యక్షుడిగా పిట్ల ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం, ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలిపి లక్ష్యంగా పనిచేయాలని బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

# సూర్యాపేట ప్రజలకు అందుబాటులో సంగం డైరీ ఉత్పత్తులు

కూరగాయల మార్కెట్ రోడ్ లో సంగం డైరీ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ రోడ్ లో సంగం డైరీ ఉత్పత్తుల దుకాణాన్ని సూర్యాపేట డీలర్ వనమాముల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన సంగం బ్రాండ్ పాలు, పెరుగు, ఐస్ క్రీము లను సూర్యాపేట కూరగాయల మార్కెట్ రోడ్ లో ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు నాణ్యమైన, రుచిగల సంగం బ్రాండ్ పాల ఉత్పత్తులను ఆదరించాలని ఆయన చెప్పారు. పట్టణంలోని దుకాణదారులకు సంగం బ్రాండ్ ఉత్పత్తులు హెూల్ సేల్ ధరలకే లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమాని వనమాముల సత్యనారాయణ మాధవి దంపతులు, ప్రముఖ వ్యాపారులు గుణగంటి రాములు, గోగుల రమేష్, కందాల భాస్కర్, గఫార్, ఆరుట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు రామాజిపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలలో భాగంగా డిసెంబర్ 16 నుండి 21 వరకు జరగనున్న జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు రామాజిపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది ఇందులో పురుషుల ,మహిళా విభాగంలో కబడ్డీ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు రమేష్, త్రిష, సాహిత్య, అలేఖ్య ,అక్షిత వాలీబాల్ పోటీలు ఎంపిక కాగా రమేష్ ,సాహిత్య అలేఖ్య. అథ్లెటిక్స్ లో ఎంపిక కాగా మానస ,మౌనిక, అలేఖ్య. ఖో ఖో విభాగంలో వీరేంద్ర సాహిత్య అక్షిత. ఎంపికైనట్టుగా ప్రధానోపాధ్యాయులు నరేందర్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.

# బి.ఆర్.ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఉదయశ్రీ భర్త బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఎనుగందుల లింగం గౌడ్ వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలు విరుగగా ఎమ్మెల్సీ కవిత జగిత్యాల పర్యటనలో భాగంగా రాయికల్ పట్టణంలోని లింగం గౌడ్ గృహముకు వచ్చి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది వీరి వెంట జగిత్యాల జిల్లా తొలి మహిళా జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్, పట్టణ అధ్యక్షుడు అనిల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, తురగ శ్రీధర్ పట్టణ, మండల గ్రామస్థాయి నాయకులు వెళ్లి పరామర్శించడం జరిగింది.



# సూర్యాపేట ప్రజలకు అందుబాటులో సంగం డైరీ ఉత్పత్తులు

కూరగాయల మార్కెట్ రోడ్ లో సంగం డైరీ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ రోడ్ లో సంగం డైరీ ఉత్పత్తుల దుకాణాన్ని నిర్వహకులు వనమాముల సత్య బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంఘం డైరీ పాలు, పాల ఉత్పత్తుల దుకాణాన్ని పట్టణ బంగారం వర్తక సంఘం అధ్యక్షులు ప్రముఖ వ్యాపారి గుణగంటి రాములు ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన సంగం బ్రాండ్ పాలు, పెరుగు, ఐస్ క్రీము లను సూర్యాపేట కూరగాయల మార్కెట్ రోడ్ లో ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు నాణ్యమైన, రుచిగల సంగం బ్రాండ్ పాల ఉత్పత్తులను ఆదరించాలని ఆయన చెప్పారు. పట్టణంలోని దుకాణదారులకు సంగం బ్రాండ్ ఉత్పత్తులు హెూల్ సేల్ ధరలకే లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ పాలు, పాల ఉత్పత్తుల దుకాణ యజమాని వనమాముల మాధవి సత్య బాబు , గోగుల రమేష్, కందాల భాస్కర్, పరిపూర్ణ, ఎస్.కె గఫూర్, ఆరుట్ల లక్ష్మయ్య, వి, లక్ష్మయ్య, యోగా నందన్, టి, నరసింహారావు, వి, మాధవి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 15:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,చెన్నాపూర్ గ్రామంలో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురైన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. చెన్నాపూర్ గ్రామానికి చెందిన ముద్దగాళ్ల ఆంజనేయులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాల కిందట భార్యా పిల్లలతో ఇంటి నుండి పుట్టింటికి వెళ్ళిపోవడంతో మద్యానికి బానిస అయ్యాడు. భార్య కాపురానికి రాకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శివంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వినతి పత్రం ఇచ్చిన విఆర్ఏ జేఏసీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

ఎమ్మెల్సీ కవిత జగిత్యాల జిల్లా రాయికల్ పర్యటనలో భాగంగా వారికి రాయికల్ మండల్ 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏ వారసులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది జీవో 81/85 ప్రకారం రాష్ట్రంలో మిగిలిపోయిన 3,797 మందికి ఉద్యోగాలు కల్పించాలని త్వరలో శాసన మండలిలో జరగబోయే మండలి సమావేశంలో చర్చించి ఉద్యోగాలు వచ్చేటట్లు చొరవ తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చి కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల్ వీఆర్ఏ జేఏసీ నాయకులు మహమ్మద్ నషిర్,పుట్ట నరేష్,ముక్కెర లక్ష్మి నరసయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# దేశంలో.దళితులకి రిజర్వేషన్లు తీసేసే కుట్ర బిజెపి చేస్తుంది

ఏ.ఐ డి ఆర్ ఎం రెండవ జాతీయ మహాసభలు విజయవంతం చేయండి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆదివారం









ఏ ఐ డి ఆర్ ఎం జాతీయ రెండో సభ కరపత్రాలను మైనార్టీ ఫంక్షన్ హాల్ లో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ.వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై విడుదల చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ . అనగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడే వారే కమ్యూనిస్టులు అని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళితులకు రిజర్వేషన్లు తీసివేసే కుట్రలు చేస్తుందని కొనియాడారు దేశంలో వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువగా గ్రామీణ వ్యవసాయ కూలీల పని చేసే దళితులపైన ఆధారపడి ఉంది ఏటా 30 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో దళితులు వ్యవసాయ కూలీలు రైతులతో పాటుగా ప్రభుత్వాలు దళితుల అభివృద్ధి పైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు నేటికీ దళితులకు పరిమితంగానే విద్యా ఉద్యోగ అవకాశాలు దొరుకుతున్నాయి కొంతమంది ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా దళితులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు దొరికేవి కానీ బిజెపి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ సరళీకరణ ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేయడం మూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరించడం ద్వారా దళితుల అభివృద్ధికి అడ్డంకిగా మారుతుంది కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణను నిలిపివేసి ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలుకు పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టాలి దళితులు అందరూ అభివృద్ధి చెందాలంటే ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా చట్టం చేసి అమలు చేయాలనిదళితుల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు( ఏఐడిఆర్ఎం )అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం హైదరాబాదులో జనవరి 5 6 7 తేదీలలో జరుగు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ , డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి, దేవి పోచన్న బెల్లంపల్లి ఇన్చార్జి రేగుంట చంద్రశేఖర్ మేకల దాస్ తాండ్ర సదానందం నాయకులు పొనగంటి ఏసేపు, దాసరి రవీందర్.తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ప్రతి పథకములో అవినీతికి పాల్పడ్డారు

150 మంది కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల ఆదివారం ఎమ్మెల్యే





ప్రేమ్ సాగర్ రావు నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకి పంపిణీ చేసినారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఒక్క లీటరు నీటిని తీసుకోకుండా ఒక కోటి 53 లక్షల టన్నుల వడ్లను పండించామని బిఆర్ఎస్ పార్టీ నాయకుల విధానాలపై విరుచుకుపడ్డారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో రైతులు ఎంతో నష్ట పోయారనీ విమర్శించారు. ఒక్కొక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రతి పథకంలో అవినీతికి పాల్పడ్డారనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని దోచుకున్నారనీ తెలిపారు. కాళేశ్వరం పేరుతో ఆర్థిక దోపిడీ కి పాల్పడ్డారనీ విమర్శించారు. 16 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలను పెంచామని అన్నారు. 2లక్షల రూపాయల రుణమాఫీ 89 శాతం పూర్తి అయ్యిందనీ కొంత మంది రైతుల డాక్యుమెంట్స్ సరిగా లేకపోవడంతో రుణమాఫీ కాలేదు, త్వరలోనే పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేస్తామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అప్పులకు ఇప్పటివరకు 62 వేల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించామని అన్నారు. స్థానిక బిజెపి పార్టీ నాయకులు కొత్త బిచ్చగాళ్ల లాగా మాట్లాడుతున్నారనీ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వ్యవసాయ రంగంపై 54 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులను ఆదుకున్నమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పొందు పరిచిన ప్రతి అంశాన్ని అమలు చేస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 155 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.పాల్గొన్నారు.

# గర్భిణీ కి రక్తదానం చేసిన ముదాం నర్సింలు పటేల్

జిల్లా రక్తదాతల సేవా సమితిలి నిర్వాహకులుజి బోనగిరి శివకుమార్ముదాం శ్రీధర్ పటేల్
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. డిసెంబర్. 15.24.



కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్వరి అనే గర్భిణీ మహిళకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పేషంట్ కుటుంబసభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ కాల్ తో వెంటనే స్పందించిన కామారెడ్డి కేంద్రానికి చెందిన ముదాం నర్సింలు గారు ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వెంటనే వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు కూడా రక్తదానం చేయాలనీ మరియు రక్తం దానం చేస్తే మళ్లీ రక్తం వస్తుంది కానీ, రక్తం అందక పోయిన ప్రాణం తిరిగి రాదు.మనం చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణం రక్షించబడుతుంది.... యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదానం చేసిన నర్సింలు.కి లిజిల్లా రక్తధాతల సేవా సమితి.నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్, ల్యాబ్ శ్రీధర్‌లిలు ధన్యవాదాలు తెలిపారు.



# బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్ ను కలిసిన నాగులవంచ తిరుపతిరావు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ను ఆదివారం ఆయన నివాసంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగులవంచ తిరుపతి రావుకు శుభాకాంక్షలు తెలియజేసి గుర్రంపోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొన్నార.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, నాగులవంచ నాగేశ్వర రావు,కామళ్ల రాములు,సల్వాది నగేష్,కొండ్రపల్లి గిరి,ముడుపు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



జనగామ నియోజకవర్గంలోని మద్దూరు మండలం లద్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో2003-04 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హనుమనంత రావు



భువనగిరి డిసెంబర్ 15 ప్రజా గొంతుక.ప్రతినిధి.



ఆదివారం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రారంభం అయ్యాయి.భువనగిరి పట్టణంలోని టైమ్స్ యూనిటీ,వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి సి సి కెమెరా లను,అభ్యర్థుల హాజరు శాతం,బయోమెట్రిక్ నునిశితంగా పరిశీలించారు . నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 6078 మంది అభ్యర్థులకు గాను,2971మంది హాజరు కాగా,3107 మంది గైర్హాజరు అయ్యారని అన్నారు.మధ్యాహ్నం సెషన్ లో మొత్తం 6078 అభ్యర్థులకు గాను 2961 హాజరు కాగా, 3117 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు.మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

# శ్రేయన్స్ పుట్టినరోజు వేడుకలకు హాజరు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ఏనుమముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో ఆదివారం దిగ్గోజు అక్షయ్ - జోష్నా దంపతులకు కుమారుడు శ్రేయన్స్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ నగర్ గ్రామ పెద్దలు హాజరై ఆశీర్వదించారు.కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్,కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు కొత్తపల్లి యాదగిరి,ఈర్ల రాజు కోశాధికారి కర్రు రాజేందర్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు బొల్లం రవి,ఓర్సు అంజయ్య,చెరుకు హరిబాబు,ఉబిది సారంగం తదితరులు పాల్గొన్నారు







# మర్కల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డైట్ మెనో ప్రోగ్రాం.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 15.డిసెంబర్ 24.

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు యూనిఫామ్ డైట్ లాంచ్ ప్రోగ్రామ్ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అందిస్తున్న ఉన్నత విద్య,వసతుల గురించి కొనియాడారు.మరియు ముఖ్య అతిథి గా ఎం. పి. డి. ఓ.సంతోష్ కుమార్ హాజరయ్యారు.విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి కళాశాల గొప్పతనం గురించి, ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్స్ ఉదయిని, శ్రావణి, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు

# లేబర్ ఆక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి

గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెంబర్తి రాజు ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 15



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గ్రామ పంచాయతీల సిబ్బందికి లేబర్ ఆక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెంబర్తి రాజు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో యావత్ తెలంగాణ 31 జిల్లాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి లేబర్ ఆక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 17న అసెంబ్లీ ముట్టడికి మహాధర్న చేపట్టనున్నామని అందరూ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని ధర్నాని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో మల్లేశం, యాకయ్య ,బాసని రమేష్, చేరాలు, రవి, రజనీకర్, తదితరులు పాల్గొన్నారు

# సర్వ మానవాళికి దిక్సూచి భగవద్గీత శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి

పేటలో భక్తి శ్రద్ధలతో సహస్ర గళ గీతార్చన ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:






భగవద్గీత మత గ్రంథం కాదని సర్వ మానవాళికి దిక్సూచి భగవద్గీతే అని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి భక్తులకు ఉపదేశించారు. దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రవి మహాల్లో ఏర్పాటు చేసిన సహస్రగళ గీతార్చన కార్యక్రమంలో స్వామిజీ పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. భగవద్గీత మత గ్రందం కాదని సుమారు 5200ల సంవత్సరాల క్రితం శ్రీకృష్ణుడు బోదించినదే భగవద్గీత అని అప్పుడు భూమిపై ఏ మతం లేదన్నారు. భగవద్గీత, రామాయణంలపై ప్రతి హిందువు తమ పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. భగవద్గీతను పారాయణం చేసుకుంటూ భగవంతుని వైపు మన జీవితాన్ని పయనింపజేయాలన్నారు. అనంతరం భక్తులచే భగవద్గీత సహస్ర గళ గీతార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయాలు ధార్మిక సంస్థల ఐక్య వేదిక నిర్వాహకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీదర్ కుమార్, తోట శ్యాంప్రసాద్, కర్నాటి రవి, గట్ల సోమయ్య, నాగవెల్లి ధశరథ, బ్రహ్మదేవర సోమయ్య, మొరిశెట్టి రామ్మూర్తి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం...

శ్రీ పరంజ్యోతి మానవ సేవ సమితి ఆధ్వర్యంలో... ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 15.డిసెంబర్. 24.



శ్రీ పరంజ్యోతి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ రోజు పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యశాల దగ్గర నిర్వహించడం జరిగింది.వంశాభివృద్ధి కుటుంబ సంక్షేమం కోసం ఈ అన్నదాన కార్యక్రమాన్ని గడిచిన 9 నెలలుగా జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ అన్న ప్రసాదాన్ని 500 మంది భక్తులు స్వీకరించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి 50 మంది దాతలు ప్రతినెల 251 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వారికి శ్రీ పరంజ్యోతి అమ్మ భగవానుల ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించడం జరిగింది,ప్రతి నెల వందలాదిమందికి అన్న ప్రసాదం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన చాలామంది పేషంట్ల సహాయకులకు ఈ అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకున్నవారు ప్రతినెల 251 రూపాయలను ఈ కార్యక్రమ సమన్వయకర్త ఎర్రం చంద్రశేఖర్ 9849601438 కి పంపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం విజయ్ కుమార్,సిద్ధంశెట్టి శ్రీనివాస్,పార్ని శ్రీనివాస్,గౌరిశెట్టి నాగేశ్వర్ రావు,ఆలయ న్యాయ సలహాదారులు డాక్టర్ బాలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ నుమర్యాదపూర్వకంగా కలిసిన

**-కాంగ్రెస్ నాయకుడు ఎండి యాకూబ్.**

**ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:**



ఆదివారం వరంగల్ లోని జేపీన్ రోడ్ లో వైభవ లక్ష్మి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి అతిధిగా విచ్చేసిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన 39 వ డివిజన్ కొండా వీరభిమాని ఎండి.యాకుబ్

# 17న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## సీపెల్లి రవీందర్ గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఓదెల మండల అధ్యక్షులు ఆకుల నగేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత నాలుగు నుండి ఆరు నెలల వరకు జిల్లా వ్యాప్తంగా వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తున్నారని అప్పుల పాలవుతున్నారని ఈ ప్రభుత్వంకు వేతనాల బకాయిపై రాష్ట్ర వ్యాప్తంగా అనేకమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రాష్ట్రంలో ఇప్పటివరకు మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు పనులు చేస్తూ అనేక మంది చనిపోయారని వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం గాని ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం గానీ ఎటువంటివి నోచుకోకుండా దిక్కు లేకుండా చనిపోయిన కుటుంబాలు వీధిన పడ్డాయని పంచాయితీ ఉద్యోగ కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా విద్యుత్ సరఫరా డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితిలో కూడా ప్రతినిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నారని 40 సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న పర్మినెంట్ చేసిన ప్రభుత్వమే లేదని పాలకులు వస్తున్నారు పోతున్నారు తప్ప మా సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వ పాలకులు పంచాయితీ సిబ్బంది పట్ల వివక్షత చూపుతున్నారని మేము గ్రామాలలో ప్రజల ఆరోగ్యాల సౌకర్యాల కోసం పనిచేస్తున్నామని గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం జీవో నెంబర్ 51 ద్వారా పడుతున్న ఇబ్బందులపై గత అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు మాట్లాడిన ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని గత ప్రభుత్వ విధానాలని ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ప్రజలలో మార్పు కావాలని కోరుతున్నది కానీ మా పంచాయతీ కార్మికుల సమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని గ్రామపంచాయతీ కార్మికులకు కట్టు బానిసలుగా చేసే మెడకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయమని 51 జీవో సవరించాలని రాష్ట్రములో బకాయిపడిన వేతనాలను చెల్లిస్తూ ప్రత్యేక గ్రాంట్ ను కేటాయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల వరకు కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని పీఎఫ్ ఈఎస్ఐ తదిత సౌకర్యాలు కల్పించాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని రాష్ట్రంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కారోబార్ బిల్ కలెక్టర్ స్లీపర్ పంప్ ఆపరేటర్ ఎలక్ట్రిషన్ అటెండర్ తదితరులందరూ హాజరై విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాం కార్యక్రమంలో పైడిపల్లి నాగరాజు,ఆకుల నగేష్,సదానందం,ఇంద్రారెడ్డి,లింగయ్య,తిరుపతి, లక్ష్మి ,కృష్ణయ్య,మిట్టపల్లి బాపు,రాజయ్య,పవన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి జూడో క్రీడా లో పాల్గొన్న ఆయేషా కు అభినందనలు



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :పంజాబ్ లూధియానాలోని గురునానక్ స్టేడియంలో నిర్వహిస్తున్న 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీలో కరీంనగర్ పూర్వపు జిల్లా భీమదేవరపల్లి ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థిని ఆయేషా సిద్ధిఖీ తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ జూడో పోటీలో పాల్గొంది. హనుమకొండ లోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఈ విద్యార్థిని అండర్ 19 జూడో పోటీలో 57 కేజీల విభాగంలో నేడు అస్సాం లోని కేంద్రీయ విద్యాలయానికి చెందిన క్రీడాకారిణితో తలపడి ఉత్తమ ప్రదర్శన కనబరిచింది. భీమదేవరపల్లి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఆయేషా జూడో క్రీడలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి జాతీయస్థాయి పోటీలో ఉత్తమ ప్రదర్శన పట్ల పాఠశాల ఉపాధ్యాయులు మరియు పలువురు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో గణితం బోధిస్తున్న స్టాలిన్ బేగ్ కుమార్తె అయిన ఆయేషా జాతీయ స్థాయి పోటీలో పాల్గొనడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

# తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా మారేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ రెడ్డి, జిల్లా కోశాధికారి మొగరం సుధాకర్, మహిళా ఉపాధ్యక్షులుగా ప్రసుమతి, సంతోష్ మరియు రాష్ట్ర బాధ్యులుగా, దొంతుల కుమార్, లింగం శ్రీనివాస్, కుల్ల రాజేందర్ ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్ మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు నేడు రాష్ట్రంలోని రెండు లక్షల 50 వేల పైన ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాత పెన్షన్ పునరుద్ధరణకై ఎదురు చూస్తున్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ యూనియన్ చాలా క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. 2023 ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రకటించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగానే సీపీస్ విధానాన్ని రద్దు చెయ్యాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని వారికి పదవి విరమణ తర్వాత ఆర్థిక భద్రతను, భరోసాను కల్పించే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. మేము ఉద్యోగులుగా సర్వీస్ మొత్తం ప్రభుత్వానికి సేవ చేస్తే పదవి విరమణ తర్వాత ఉద్యోగుల న్యాయమైనటువంటి పెన్షన్ రాకపోవడం బాధాకమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆనాడు మేనిఫెస్టోలో పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి గుర్తు చేస్తూ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఉద్యోగులు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్నటువంటి పాత పెన్షన్ విధానాన్ని విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లెక్కల వీరేశం, రాష్ట్ర కోశాధికారి మారం లింగారెడ్డి, ఉపాధ్యక్షులు మంగ నరసింహులు, కట్కోజ్వల సంతోష్, దొమ్మటి రవి, దావు రాజిరెడ్డి, పోగుల రామయ్య, తూర్పాటి చంద్రశేఖర్,శ్రీవాణి, శైలజ, సతీష్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు మన విద్యనాథన్న...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మృతురాలి కుటుంబానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అండగా నిలిచారు.పడమటి కేశవాపూర్ గ్రామంలో గిద్దల పరమేష్ తల్లి అయిన గిద్ధల పోచమ్మ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తమ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన వంతు సహాయంగా మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా సంతోష్ రెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు నిమ్మ సంజీవరెడ్డి , జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల శివ ,సుందు రవీందర్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయిత గణేష్,సోషల్ మీడియా గ్రామ కోఆర్డినేటర్ కొమ్ము శ్రీధర్ మరియు పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన పిట్టల కేశవులు తండ్రి గారైన పిట్టల చంద్రయ్య అనారోగ్యంతో పరమపదించారన్న విషయాన్ని తెలుసుకున్న కోడూరుశివకుమార్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. విషయం తెలిసిన వెంటనే వచ్చి ఆర్థిక సాయం అందించినందుకు గాను కోడూరు శివకుమార్ గౌడ్ కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు ఇటికాల అభినయ్ ,సొప్పరి కొమురయ్య, సిద్ధి రాములు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామ నాయకులు, ప్రజలకు ఆపదలో ఆదుకునే మనసత్వం గల ప్రజా నాయకుడు గూడ సిద్ధారెడ్డి కుమారుడు గూడ రంజిత్ రెడ్డి లావణ్య దంపతుల కుమార్తె చిన్నారి పుట్టినరోజు వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ ,జ్యోతిభాస్కర్,మేకల ఉపేందర్ రెడ్డి , కోక్కలకొండ బాబు తదితరులు పాల్గొన్నారు



## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామ నాయకులు గూడ సిద్ధారెడ్డి కుమారుడు కూడా రంజిత్ రెడ్డి లావణ్య కూతురు చిన్నారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరగగా ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి ,మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ,వద్దేపల్లి మల్లారెడ్డి, వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి, చందు ,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జంగిటి విద్యనాథ్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు చిమ్ముల సుధాకర్ రెడ్డి మనవరాలు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గుర్రపు బాలరాజు, చిమ్ముల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

